శ్రీ సోమేశ్వర శతకము

13715

శ్రీశారదాయైనమః.

శ్రీసోమేశ్వర శతకము.

ఇది

గనముక్కుల నాగులయ్యచే రచియింపబడి

మహారాజరాజశ్రీ సోమపాళ్యం

కనుగొండ కోటిరెడ్డిగారిచేతను,

మదనపల్లె బోర్డు హైస్కూల్ తెలుగు

పండితులగు బ్రహ్మశ్రీ

వెంకటరామ శాస్త్రిల వారిచేతను

పరిష్కరింపబడి

మదనపల్లె

బ్రిటానియా ముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె

1929.

Price 0—1—6] [వెల 0—1—6.

అంకితము.

శా॥ శ్రీగౌరీముఖ పంకజామృతరుచి
న్సేవించి సంతృప్తుడా।
నాగాలంకృతుని న్భజించి యవల
న్నాతండ్రీకిఁ బ్రేమిడీ।
న్నీగ్రంథంబునొనర్తు నంకితముగా
నీవే దయాసాగరా।
వేగంబే శుభముల్నవాంఛితముగా
వేవేలు సోమేశ్వరా॥

ఇట్లు బుధజనవిధేయుఁడు,

గ్రంథకర్త.



శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ శ్రీగిరిజావర ♦ శ్రితజనమందార
సోమజటాధర ♦ శూలధార।
కాయజ సంహార ♦ కారుణ్యసాగర
వాతాశిధార మి ♦ న్వాకధార।
హస్తిచర్మాంబర ♦ యాగమగోచర
పాపసంహారక ♦ పాలహార।
బలగర్వరిపుహార ♦ ప్రణుతి శుభాకర
ఫాలలోచనధార ♦ భయవిదార॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాల।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ నీనామ మంత్రంబు ♦ నిరతంబు పఠియించు
పుణ్యుని రోగముల్ ♦ బొందగలవె।
నీపాదపద్మముల్ ♦ నిత్యంబు సేవించు
ఘనుని పాపంబులు ♦ గాంచగలవె।
నీచరిత్రాలించు ♦ నిర్మల హృదయుని
దారిద్ర్య దుఃఖముల్ ♦ దాయగలవె।
నీప్రాపుగాంచిన ♦ నిశ్చలాత్ముండు శ్రీ
కైవల్యపదమును ♦ గాంచుటరుదె॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుఁడగు గనముక్కల ♦ శిద్ధయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 4

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ శంకర నీపాద ♦ పంకజంబుల సేవ
చేయుచుండిన యట్టి ♦ చేతు లేల।
పార్వతీవర నీదు ♦ పావన నామముల్
నుడువకుండిన యట్టి ♦ నోర దేల।
సర్వేశ నీమ్రోల ♦ సాష్టాంగ దండంబు
లను చేయనట్టి యా ♦ తనువ దేల।
చంద్రశేఖర నీదు ♦ చరితాంమృతంబును
పూని క్రోలగ లేని ♦ వీను లేల॥

గీ॥ కన్నె మడుగు పురీవాస ♦ కర్న సాతె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయాఖ్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 5

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ భానుబింబై శుభ ♦ ప్రదమైన రుద్రాక్ష
పూసలహారముల్ ♦ వేసినావు।
హరిపాద జనితయౌ ♦ నాకాశ గంగను
శిరముపై జడలలో ♦ జేర్చినావు।
మించిన కారుణ్య ♦ ముంచి భూతంబుల
వంచన లేక పా ♦ లించినావు।
కిట్టని వారల ♦ పొట్టల భారియలు
బెట్టి త్రిశూలంబు ♦ బట్టినావు॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్నసాలె।
కాలజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనుముక్కల ♦ శిద్దయార్య।
తిస్సువాస సోమేశ ♦ చిద్విలాస॥

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ నీదయగల్గిన ♦ నిరుపేదయును పురం
దరుడుగా జెన్నారు ♦ ధర్మశీల।
నీదయగల్గిన ♦ నీటి బొట్టైనను
వారాశియౌను భ ♦ వానిలోల।
నీదయగల్గిన ♦ నీచతృణంబైన
పర్వతమౌను కృ ♦ పాలవాల।
నీదయగల్గిన ♦ నీచుండు సహితము
సగమపావనుడౌను ♦ భక్తపాల॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాల।
కులజులిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శిలుడగు గనముక[illegible] ♦ సిద్ధ[illegible]।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలా[illegible] 7

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ నీదయ లేకున్న ♦ నిర్జరేంద్రుండైన
దారిద్ర్యుడౌనను ♦ దారిహృదయ|
నీ జేసి కన్సూపు ♦ నిగుడిన పవనాగ్లు
జగములు బెగడొందు ♦ నగనివాస|
నీ యానతిని లేక ♦ నిజముగా పవనుడు
వీవగా వెరచును ♦ మహా వినోద|
నీవు కినుక వహింప ♦ నిఖిలలోకంబులు
భయమంది వణకవే ♦ భద్రరూప||

తే॥ కన్నమనుగు పురివాస ♦ కర్ణనాథ|
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ|
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య|
చిత్రసుమహాస సోమేశ ♦ చిద్విలాస|| 8

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ హారుడందునా దిగం ♦ బరుడందునా కృపా
కరుడందునా నిన్ను ♦ గరళకంఠ।
భవుడందునా లేక ♦ శివుడందునా వుమా
ధవుడందునా నిన్ను ♦ ప్రవిమలాత్మ।
అజుడందునా వృష ♦ ధ్వజుడందునా నేక
భుజుడందునా సోమ ♦ భూపదేవా
భీముడందునా బలో ♦ ద్దాముడందున దివ్య
నాముడందున నిన్ను ♦ నగనివేశ॥

గీ॥ కన్నమడుకు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 9

శ్రీ సోమేశ్వర శతకము.

మానసీయగుణాన ♦ మాన మార్కండేయ
మానిషోడశవర్ష ♦ మానితుండు|
కడఁదనమందుసీ ♦ గుడిఁ జేరి లింగముఁ
వడివేసి కరముల ♦ వడిగబట్టి|
యముఁడరుదెంచి పా ♦ శములను మెడవైచి
లాగ లింగంబున ♦ వేగబట్టి|
కాలునిజంపి మా ♦ ర్కండేయ మునిచిరం
జీవిగా జేసిన ♦ శేషభూష||

గీ|| కన్నమడుగు పురీవాస ♦ కర్ణసాల|
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ|
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య|
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస|| 12

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ చెలఁగి నీపదసేవ • జేయకుండినయది
కరమగు నాకొయ్య్య • గఱిఱెగాక।
ఆర్తిఁ గక్షుక నిన్ను • గీర్తింపకుండిన
నోరగునా నీటి • కోరగాక।
అమలమా నీకథ • లాలింపకుండిన
చెవులగు నాపెద్ద • గవులుగాక।
యిఁకనీకు సాష్టాంగ • మిడనిది దేహమా
పొలముల నిడుదృష్టి • బొమ్మగాక॥

గీ॥ కన్నమడుగు పురీవాస • కర్ననాలె।
కులజు లిలువేలుపని పేరు • గొన్నదేవ।
శీలుడగు గనముక్కల • శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ • చిద్విలాస॥ 13

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ కరులున్న నేల నా ♦ కిరులున్న నేల నీ
స్మరణంబు లేకున్న ♦ సరసపురుష।
ధనమున్న నేల సం ♦ దనమున్న నేల నీ
పూజ లేకుండిన ♦ పుణ్యచరిత।
ఆలున్న నేల మై ♦ ఢాలున్న నేల నీ
పాలన లేకున్న ♦ ఫాలనయన।
సుతులున్న నేల ♦ స్నేహితులున్న నేల
కథలను వినకున్న ♦ కరళకంఠ॥

క॥ కన్నెచుముగు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 14

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ సకల తీర్థంబులు ♦ సరియగునా నీదు
చరణ ప్రక్షాళిత ♦ జలముతోడ|
సకల పుష్పంబులు ♦ సరియగునా నీప
దార్చిత మాలూర ♦ దళముతోడ|
సకల గంధంబులు ♦ సరియగునా నిన్ను
భూజ జేసినయట్టి ♦ భూతితోడ|
సకల మంత్రంబులు ♦ సరియగునా నీదు
పరమపావన నామ ♦ పఠనతోడ॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్నసాలె|
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ|
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య|
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 15

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ మోక్షప్రదాయక ♦ మునిజనపోషక
చండికా చిత్తాబ్జ ♦ చంచరీక।
బాలేందుశేఖర ♦ పరమదయాకర
తాపసంహారజి ♦ తారివీర।
కరిచర్మచేల భా ♦ సురభక్తపరిపాల
పాపనిర్మూల ♦ కృపాలవాల।
భసితాంగశోభిత ♦ భక్తసంప్రార్థిత
కిన్నరేశ్వరహిత ♦ కీర్తిసహిత॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధయార్య।
చిత్తమునవాస సోమేశ ♦ చిద్విలాస॥ 16

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ అఖిల పాలిటి భయం ♦ కరములై మునిహితం
కరములై తనరు నీ ♦ కరములయ్య।
పాపుల కతిఘోర ♦ తాపమై పుణ్యుల
ప్రాపులై పరగు నీ ♦ చూపులనఘ।
భోగాత్ములకు మనో ♦ వేదనంబై సాధు
మోదమై తనరు నీ ♦ పాదరజము
అనయులకనలమై ♦ సదయుల కమృతమై
వెదజల్లుచుండు నీ ♦ వదనరుచులు॥

గీ॥ కన్నమదుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిష్టయార్య।
చిత్తసువువాస సోమేశ ♦ విద్యోలాస॥ 17

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ నిండారు భక్తిచే ♦ నిన్ను బూజించెడి
కేలునకేల వ ♦ జ్రాల నగలు।
నీపదార్చన భూతి ♦ నేపారదాల్చెడి
నుదుటికేటికి మృగ ♦ మదతిలకము।
నీకథారత్నముల్ ♦ సోకుచునుండెడి
వీనులకేటికి ♦ వింతనగలు।
నిరతంబు నీనామ ♦ స్మరణంబు జేసెడి
మనసునకేటికి ♦ మారుచింత॥

గీ॥ కన్నెచుమ్మగు పుర్వీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గపముక్కల ♦ శిద్దసూర్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 18

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ దివ్యదేశంబుల ♦ దిరిగిన ఫలమేమి
నిన్నునమ్మకయున్న ♦ నీలకంఠ।
మురియుచు తీర్థాల ♦ మునిగిన ఫలమేమి
మనసు నీయెడ లేక ♦ మదనహరణ।
కనులుమూసియు వేళ్లు ♦ గదలింప ఫలమేమి
చిత్తమందున నీదు ♦ చింత లేక।
ఒక్కపొద్దులచేత ♦ జిక్కిన ఫలమేమి
భక్తినీపై లేక ♦ భవ్యచరిత॥

గీ॥ కర్నమడుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 19

శ్రీసోమేశ్వర శతకము.

సన్యాసులని కావి ♦ వస్త్ర పుట్టముగట్ట
ఫలమేమి నీయందు ♦ భక్తిలేక।
గురులని రుద్రాక్ష ♦ సరులను మెడవేయ
ఫలమేమి నీనామ ♦ భజనలేక।
అయ్యగార్లని బూది ♦ నంగమెల్లను బూయ
ఫలమేమి మనసు ని ♦ర్మలము లేక।
సాములమని వ్యాఘ్ర ♦ చర్మముల్ ధరియింప
ఫలమేమి మదిని నీ ♦ తలపులేక॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజులిలు వేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 20

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ ఆంగ్లేయులెల్లగా ♦ డ్డనుచు నిన్బొగడిరి
మ్లేచ్ఛులల్లాయని ♦ మెచ్చుకొనిరి।
క్రీస్తులు నిన్నేసు ♦ క్రీస్తని దలచిరి
శైవులు నిన్ను శ్రీ ♦ శంభుడనిరి।
వైష్ణవుల్ బొగడిరి ♦ విష్ణువటంచునిక
బౌద్ధులుగొలిచిరి ♦ బుద్ధుడనుచు।
తక్కినవారెల్ల ♦ పెక్కుపేరులబిల్చి
మక్కువతో నీకు ♦ మొక్కులిడిరి॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజులిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 21

సీ॥ నదులెల్ల నందండు ♦ చెదరుచు బారిన
కడలిలోపల బోయి ♦ కలియునట్లు।
షడ్రసోపేత భ ♦ క్ష్యమ్ముల రకములు
వేఱులైనను నోర ♦ జేరునట్లు।
తరుశాఖలెంత వం ♦ కరలైన జివురులు
గగనభాగంబును ♦ గాంచునట్లు।
యెవరెన్ని పేరుల ♦ స్తవమొనర్చినగాని
నిన్ను బొందునుగాదె ♦ నిగమవేద్య॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 22

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ పొట్టకై డంభముల్ ♦ గొట్టుచు పెద్దగా
పట్టెనామంబుల ♦ బెట్టువారు।
పరులను వంచింప ♦ శిరమెల్లగొరగించి
ధరణియందెల్లెడ ♦ దిరుగువారు।
ధనమునార్జింపగా ♦ గనిన వేషమునకు
పూనికతో బూది ♦ బూయువారు।
వీరెల్లనీకృపా ♦ ధారుడౌ నాతని
కాలిధూళినినైన ♦ బోలగలరె॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధమూర్త్య।
చిత్తమువాస సోమేశ ♦ చిద్విలాస॥ 23

శ్రీ సోమేశ్వర శతకము.

వాయసంబున కెట్టి ♦ వన్నె వేసినగాని
        రమణీయమైన ♦ హంసాళమగునె।
గాడిదపై జీను ♦ గట్టినయంత నే
        చురుకుగల్గిన యట్టి తురగమగునె।
గాజురాతికి నెట్టి ♦ కాంతిగల్గినగాని
        రవణిగు లెక్కుడి ముద్దు ♦ రత్నమగునె।
వేసంబులను వేయు ♦ మోసగాండ్రెల్ల నీ
        దాసులౌదురె వారు ♦ శేషభూష॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కాల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 24

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ కుక్కకుబంగారు ♦ కుబుసంబు దొడగిన
పాదరక్షలపసి ♦ బట్టుకున్నె।
ముష్టిపండ్లను బాల ♦ ముంచినయంతనె
తియ్యని రుచులను ♦ నియ్యగలవె।
పుత్తడికత్తిచే ♦ బొడచినంతనే యీత
చెట్టున నమృతంబు ♦ బుట్టగలదె।
మంచునకెంతనీ ♦ మహిమ బోధించిన
నీపాదముల భక్తి ♦ నిలుపగలడె॥

గీ॥ కన్నె మడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తఘువాస సోమేశ ♦ చిద్విలాస॥ 25

శ్రీ సోమేశ్వర శతకము.

తలచితి మదిలోన ♦ దైవమీవేయని
వంచన లేక వీ ♦ క్షించవేల।
పిలిచితినోరార ♦ కలుషహారాయని
యోయనవేలరా ♦ యొక్కసారి।
వలచితి నీ దేహ ♦ వర్ణంబు గాంచగా
చయ్యెన దర్శనం ♦ బియ్యరాద।
కొలచితి నిన్నునా ♦ కులదైవ మనుచును
యిదియైన నీమది ♦ కెరుక లేద॥

గీ॥ కన్నమ్మడుగు పురివాస ♦ కర్నసాలె।
కులజులిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయాగ్ర్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 28

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ కాచితి దయనీకు ♦ గలుగదా యనుచును
వేమారుదలచుచు ♦ విశ్వనాథ।
లేచితి నిద్దుర ♦ లేశంబు నీభక్తి
హృదయమందు జనింప ♦ మదనదమన।
సాచితి కరములు ♦ సౌఖ్యాకరంబైన
మోక్షయాచకుడనై ♦ మునిజననుత।
డాచితి యిగనైన ♦ దయగల్గదాయని
కఠినుండవని జాట ♦ కనుగిరీశ॥

గీ॥ కన్నమదుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లింగువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుఖవాస సోమేశ ♦ చిద్విలాస॥ 29

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ రాదేమిరా దయ ♦ రజతాచలనివాస
విన్నపమాలించి ♦ నన్ను బ్రోవ।
బాధయేమిర నీకు ♦ సాధుజనావన
నా మొరనాలించి ♦ నన్ను బ్రోవ।
కాదేమిరా దిక్కు ♦ లేదని నినువేడు
శరణాగతుల బ్రోచు ♦ బిరుదు నీది।
నీదేమిరా నష్ట ♦ మాది దేవేశ్వర
కరుణ తోడుత నన్ను ♦ గాచినంత॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 30

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ చేసితి నెన్నియో ♦ చెడుకార్యములు భువి
దుర్మతినై నేను ♦ నిర్మలాత్మ।
వేసితి నెన్నియో ♦ వేషంబులను నేను
సాటిగల్గని పొట్ట ♦ కూటికొఱకు।
కూసితి దబ్బర ♦ కూతల నెన్నియో
సంసార కార్యముల్ ♦ జరుపదలచి।
బాసితి నీనామ ♦ భజనంబు జేయుచ
యేరీతి ననుగావ ♦ నెంచినావొ॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్మసాలె।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య। 31
చిత్తమునవాస సోమేశ ♦ చిద్విలాస॥

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ పాలింపవేలరా ♦ బాలిశుడగు నన్ను
బాలేందు వర్షాళి నీ ♦ పాలబడితి|
ఆలింప వేలరా ♦ తాలిమిచే నిన్ను
వేడెడి నామొర ♦ వేగ నభవ
తూలింపవేలరా ♦ పాలాక్ష నాపాప
ములనెల్ల నిపుడు ♦ నిర్మలముగాను|
చాలింపవేలరా ♦ చలముచే నీపాద
దాసుని యెడల ని ♦ ర్దయను జూప॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్నసాలె|
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ|
శీలుడగు గనముక్కల ♦ శిద్దయాగ్య|
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 32

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ కావలెనని మది ♦ గలిగిన నీకునర్థ
గాచుటయున నది ♦ కష్టమగునె।
రావలె వేగమే ♦ రక్షింపవలెనన్న
దూరమగునా నన్ను ♦ జేరనీకు।
యీవలెనని నీకు ♦ నిచ్ఛగల్గినయెట్టి
సౌఖ్యమియ్యగ నీకు ♦ శక్తిలేదె।
నీవలెదయగల్గు ♦ నేతలేడని నమ్మి
నీదరిజేరితి ♦ నీలకంఠ॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కన్నసాలె।
కులజులిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 33

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ కడ జేయఁబోకు నీ ♦ కరుణావలోకనం
బులకును నన్నయో ♦ బుధజననుత।
యెడ జేయఁబోకు నా ♦ యెడఁదలో నీపద
భక్తిమానికమును ♦ భవవినాశ।
పడ జేయఁబోకు నన్ ♦ పాపాగ్నికీలల
భస్మీకృతంబుగా ♦ భావజహర।
నడ చేయఁబోకు వి ♦ నాశంపుఁ ద్రోవల
నంధుని జేసి న ♦ న్నమలచరిత॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాల।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధయార్య।
చిత్తమువాస సోమేశ ♦ చిద్విలాస॥ 34

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ అన్నంబు లేకున్న ♦ కొన్ని వారంబులు
ప్రాణముంపగవచ్చు ♦ ఫణివిభూష!
జలము లేకుండిన ♦ కొలఁది దినంబులు
జీవముంపగవచ్చు ♦ చిద్విలాస!
గాలి లేకను కొన్ని ♦ గడియలు దేహంబు
బాయకుండగ వచ్చు ♦ భవవినాశ!
నీదయ లేకున్న ♦ నిమిషంబు తనువును
గావఁడసాధ్యమో ♦ గరళకంఠ॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్ణసాలె!
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ!
శీలుడగు గనముక్కల ♦ శిద్దయాంగ్య!
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 35

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ జయగిరిజా మనో ♦ జలజభృంగోత్తంస
జయనిర్మలాగము ♦ సరసి హంస।
జయమత్తమాతంగ ♦ చర్మాంబరగిరీశ
జయభక్త భవనాశ ♦ జయపరేశ।
జయమౌని మానస ♦ జలసంభవాలయ
జయమహిమామేయ ♦ జయసుగేయ।
జయమనోహర రూప ♦ చంద్రఖండకలాప
జయత్రిలోక సుదీప ♦ శైలచాప॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజులిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కుల ♦ శిద్దయార్య।
చిత్తసువాస సోమేశ ♦ చిద్విలాస॥ 36

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ దండంబు నత్తవే ♦ దండచర్మాంబర
మండన శైలకో ♦ దండహస్త!
వందనంబు సునీల ♦ కంధర రజితాద్రి
మందిర వృషభరా ♦ జేంద్రగమన!
జోహారు శతృస ♦ మూహామూల వినాశ!
ఆహవభీమ ♦ దయాభిరామ!
ప్రణుతి భవత్పాద ♦ పంకజంబులకును
సుందైత్యగణసేవ్య ♦ శుభదములకు॥

గీ॥ కన్నెమడుగు పురివాస ♦ కర్నసాల!
కులజు లిల్లు వేలుపని పేరు ♦ గొన్న దేవ!
శీలుడగు గనముక్కల ♦ శిద్ధయార్య!
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 37

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ నిదుర లేచియు భవా ♦ నీసమేతాయని
తలచెడివాఁడెగా ♦ ధన్యుడవని।
మధ్యాహ్నమందుఁగ ♦ మదనాంతకాయని
తలచెడివాఁడెగా ♦ ధన్యుడవని।
సంధ్యవేళను నిన్ను ♦ సాంబాయటంచును
తలచెడివాఁడెగా ♦ ధన్యుడవని।
శయనించు వేళనీ ♦ శంకరాయనుచును
తలచెడివాఁడెగా ♦ ధన్యుడవని॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తనుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 38

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ మానిజనావళీ ♦ మానస నిలయముల్
పరికింప నీపాద ♦ పంకజములు।
భక్తుల మదిలోని ♦ ముక్తిని దానముల్
పరికింప నీపాద ♦ పంకజములు।
దరిలేనివారలు ♦ దలదాచు కొనురక్ష
ణాలయంబులు నీప ♦ దాంబుజము ·।
సత్యవాదులనోర ♦ జరియించు ధర్మదే
వతలగు నీపద ♦ వారిజములు॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 39

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ యేలరా యీచల ♦ మేలరా నిర్దయ
యేలరా నేనునీ ♦ పాలబడితి।
భారమా నీకు నే ♦ దూరమా బ్రోవగా
న్యాయమా నాయెడ ♦ దారహృదయ।
లేరురా నీసరి ♦ వారు రాజాంకయే
తీరున నను దరి ♦ దేల్చగలవొ।
కోపమా నాపూర్వ ♦ పాపమో లేకున్న
కాపాడవేలరా ♦ పాపహర॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాల।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శిలుపగు గనముక్కల ♦ శిద్ధయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 40

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ వేదాంతవేద్య నీ ♦ వేగతి యనిమది
నమ్మియున్నానయ్య ♦ నాగభూష।
యేరీతిగాపగా ♦ నెంచియున్నాడవో
నీకె వేద్యంబది ♦ నేనెరుంగ।
పతితపావనుడను ♦ నతులమౌ బిరుదంబు
గండనవాడని ♦ నాశపడితి।
పాలముంచిన నీట ♦ బడద్రోసినను గాని
భారంబు నీదెయో ♦ పరమ పురుష॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తమువాస సోమేశ ♦ చిద్విలాస॥ 41

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ నీనామభజనంబు ♦ నిత్యకల్యాణంబు
సంసార వహ్నికి ♦ జలధరంబు।
నీనామభజనంబు ♦ నిత్యమానందంబు
నఘనగతతికి వ ♦ జ్రాయుధంబు।
నీనామభజనంబు ♦ నిత్యసౌభాగ్యంబు
దారిద్ర్యజలధికి ♦ తరణిగాదె।
నీనామభజనంబు ♦ నిత్య ప్రమోదంబు
కైవల్యప్రాప్తికి ♦ కారణంబు॥

గీ॥ కన్నెచుడుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కుల ♦ శిద్ధమూర్య।
చిత్తనుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 42

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ పదునాల్గు భువనముల్ ♦ పాలన జేయు నీ
కారయ నన్నుగాచు ♦ టనగ నెంత।
విసమును బరులకై ♦ మెసవిన నీకు నా
పాపంబులను రూపు ♦ మాపు టెంత।
వేడువారల కోర్కులీ ♦ డేర్చు నీకు నా
యభిమతంబును దీర్చు ♦ టనగ నెంత।
పతితులనైన జే ♦ పట్టగల్గెడి నీకు
నను దయతో జూచు ♦ టనగ నెంత॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలువేలువని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 43

శ్రీ సోమేశ్వర శతకము.

యేమని బొగడిన ♦ యింపగునో నీకు
నెఱుగనివాడనో ♦ పరమపురుష!
యేగతి పూజింప ♦ యిష్టమో నీమది
కెఱుగనివాడనో ♦ దురిత హరణ!
యేరీతినడువచే ♦ కూరునో నీదయ
తెలియనివాడనో ♦ దేవదేవ!
యేవ్రతంబులు సల్ప ♦ నిష్టమో నీకునే
గమనింప జాలనో ♦ విమలచరిత॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కన్నసాలె!
కోఁజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ
శీలుఁడగు ఘనముక్కల ♦ శిద్ధయార్య!
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 44

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ జగతి చీకటిబాప • జంద్రసూర్యుల సృష్టి
గలుగజేసినయట్టి • ఘనుడవీవె।
ప్రాణికోటులను గా • పాడగా జలదముల్
గావించిన మహానుభా • భావుడీవె।
ఫలవృక్షములను క • ల్పనచేసి జీవుల
యాకలిబాపిన • యనఘుడీవు।
పరతిగా నిదురింప • పరగప్రాణులకెల్ల
నిశలుజేసిన కృపా • నిధివినీవె॥

గీ॥ కన్నెమడుగు పురివాస • కర్మనాశ।
కులజు లిలువేలుపని పేరు • గొన్న దేవ।
శీలుడగు గనముక్కల • శిద్దయార్య।
చిత్తమునవాస సోమేశ • చిద్విలాస॥ 45

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ నీపదంబుల భక్తి • కాపదంబు విరక్తి
మొనఁగూర్పవే నాకు • మునిసుపోష।
సుజనులఁగూడించియు • కుజనులవిడఁడి
సదినిప్రసాదింపు • మదనహరణ।
సత్ప్రథాపేక్షయు • దుష్ప్రథోపేక్షయు
గలిగింపవేనాకు • కలుషహరణ।
పరమునందున నాశ • దురితమందునిరాశ
బుట్టింపవేనాకు • బుధజననుత॥

గీ॥ కన్నమడుగు పురీవాస • కర్ణసాల।
కులజు లిలువేలుపని పేరు • గొన్నదేవ।
శీలుడగు గనముక్కల • శిద్ధయార్య।
చిత్తసుమవాస సోమేశ • చిద్విలాస॥ 46

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ తులలేని సంసార ♦ జలనిధి దరిజేర
నావయౌగాదెనీ ♦ నామభజన।
ఘోరమౌపాపాంధ ♦ కారంబాపన
భోమణిగాదె నీ ♦ నామభజన।
అజ్ఞానవల్లరి ♦ నంతంబొనర్పగా
నారాజిగాదె నీ ♦ నామభజన।
సారమౌ కైవల్య ♦ దారిని జూపగా
నయనమౌగాదె నీ ♦ నామభజన॥

గీ॥ కన్నెకుడుగు పురీవాస ♦ కర్ణసాల।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధమూర్య।
చిత్తమువాన సోమేశ ♦ చిద్విలాస॥ 47

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ గగనభాగంబున ♦ గన్పడు తారల
గణుతింపగావచ్చు ♦ గష్టమనక।
ధరణీతలము చుట్టు ♦ పరిమితి నైనను
లెక్కింపగావచ్చు ♦ నెక్కువనక।
తలపోసి జలముల ♦ కొలతలింతే యని
చెప్పగావచ్చును ♦ తప్పలేక।
నీసృష్టిరాహస్య ♦ నియతుల నెన్నగా
శతధృతికైనను ♦ శక్యమౌనె॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయాగ్ర్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 48

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ పక్షిసంతతులు నం ♦ బరమున జరియింప
రెక్కలుంచిన దేవ ♦ ప్రేమనీవు।
జంతుకోటుల నివా ♦ సమునకై కానన
సీమలజేసిన ♦ స్వామివీవు।
మత్స్య విశేషముల్ ♦ మరలా నగా నదీ
సదముల గల్పించి ♦ నాడవీవు।
శిశుపాలనంబును ♦ చేయుటకై యు రో
జముల బుట్టించిన ♦ జాణవీవు॥

గీ॥ కన్నెమున్నగు పురివాస ♦ కన్నసాలె।
కులజు లిలు వేలుపని ఫేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధయార్య।
చిత్తమున వాస సోమేశ ♦ చిద్విలాస॥ 49

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ పాపపూరితరూప ♦ భాండుడని నన్ను
కడద్రోయబోకుమో ♦ గరళకంఠ!
నీపూజఁజేయఁడని ♦ నీచుండని నన్ను
విడనాడబోకుమో ♦ విమలచరిత!
ధర్మమించుకయైన ♦ దలపనివాఁడని
కోపగింపకు నన్ను ♦ పాపహరణ!
మదిని నీభజనయే ♦ మరచితినని క్రూర
చూపులఁజూడకో ♦ సుగుణభరిత!

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్మసాక్షి!
కులజులిలువేలుపని పేరు ♦ గొన్నదేవ!
శీలుడగు గనముక్త్యుల ♦ సిద్ధభాగ్య!
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 52

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ అంతకాసుర గర్వ ♦ హర దేవవర దివ్య
సుందర కైలాస ♦ మందిరవర।
భూతేశ భవ్యన ♦ భోగేశ మండిత
భోగేశయోగీశ వి ♦ రాగపోష।
కోమలమృదు గాత్ర ♦ ధరజాతకళత్ర
సూర్యాగ్ని శశినేత్ర ♦ శుభచరిత్ర।
భసితలిప్తాంగ సం ♦ భరితకరుణాపాంగ
విషమాస్త్రమదభంగ ♦ వృషతురంగ॥

గీ॥ కన్నమనుగు పురీవాస ♦ కన్నసాలె
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తమునవాస సోమేశ ♦ చిద్విలాస॥ 53

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ కలనైన సత్యంబు ♦ దలపనివాఁడని
దయవీడఁబోకు సు ♦ ధాంశుమౌళి।
నీతిలేక జరించు ♦ నీచుండనని కృప
యెడ జేయబోకు భో ♦ గేంద్రభూష।
న్యాయదూరుడనని ♦ ఛాయ జేయకుమీకృ
పావలోకనముల ♦ భావజహర।
ఆరయమిగుల దు ♦ రాశాపరుండని
పరునిగా జూడకో ♦ పాపహరణ॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ,
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 54

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ భక్తరక్షకుడని ♦ భ్రమజెందితినిగాని
కరినుండచవి యెరుం ♦ గను గిరీశ।
సదయాత్ముడనుచును ♦ మదిఁ నమ్మితిగాని
నిర్దయాత్ముడవని ♦ నేనెరుంగ।
ఆర్తజనత్రాణు ♦ డనిదలంచితినిగాని
డాంభికుడని నిన్ను ♦ దలప లేదు।
నమ్మువారల నిధా ♦ నమ్మనినమ్మితి
కపటనాటకుడని ♦ నపుడెరుంగ॥

గీ॥ కన్నె చుడుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనఘుక్కుల ♦ శిద్ధమూర్త్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 55

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ కలనైన సత్యంబు ♦ దలపనివాడని
దయవీడబోకు సు ♦ ధాంశుమౌళి।
నీతిలేక జరించు ♦ నీచుండనని కృప
యెడ జేయబోకు భో ♦ గేంద్రభూష।
న్యాయదూరుడనని ♦ బాయజేయకునీకృ
పావలోకనముల ♦ భావజహర।
ఆరయమిగుల దు ♦ రాశాపరుండని
పరునిగా జూడకో ♦ పాపహరణ॥

గీ॥ కన్నమనుగు పురివాస ♦ కర్ణసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 54

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ భక్తగణ్యుఁడని ♦ భ్రమఁజెందితినిగాని
కరినుండఁ జని యెఱుం ♦ గను గిరీశ।
సదయాత్ముఁడనుచును ♦ మదినమ్మితిగాని
నిర్దయాత్ముఁడవని ♦ నేనెఱుంగ।
ఆర్తజనత్రాణు ♦ డని యెంచితినిగాని
డాంభికుఁడని నిన్ను ♦ దలఁప లేదు।
నమ్మినవారల నిధా ♦ నమ్మానినమ్మితి
కపటనాటకుఁడని ♦ నపుడెఱుంగ॥

గీ॥ కన్నుఁ దమరు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుఁడగు గనముక్కల ♦ శిద్ధమూర్త్య।
చిత్తనుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 55

శ్రీ సోమేశ్వర శతకము.

సీ|| శరణుసదానంద ♦ సకలాఘతబృంద
దూరీకృతైక ప ♦ దారవింద|
వాసుదేవామర ♦ వందిత విశ్వేశ
శ్యామలామలచిత్త ♦ ధామసదయ;
సకలలోకాధార ♦ మకరాంక మదహర
పరికలిత బలశూర ♦ భయవిదూర|
నిశితశూలాయుధ ♦ నీరజాసనసనుత
భాసితసంమోహిత ♦ భవ్యచరిత||

గీ|| కన్నమడుగు పురీవాస ♦ కర్నసాల|
కుంజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ|
శీలుడగు గనముక్కుల ♦ శిద్ధభాగ్య|
చిత్తసుమవాస సోమేశ ♦ చిన్విలాస||

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ యెప్పుడైన నీమది ♦ కించుకేనియు దయ
జనియించునని నమ్మి ♦ తినిగిరీశ।
యెప్పుడైన ననుబ్రోవ ♦ నేతెంతువనుచును
నాశవహించితి ♦ నమరవినుత।
యెప్పుడైన దర్శన ♦ మిచ్చినామనవి నా
లించెదవని మది ♦ నెంచితిభవ।
యెప్పుడైన నీనామ ♦ జపముచే ధన్యత
సిద్ధించుననుచు నెం ♦ చితిపరేశ॥

గీ॥ కన్నమనుగు పురీవాస ♦ కర్ణసాల।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ యేరీతి నన్ను సం ♦ సార సాగరమును
దాట జేయగ నీవు ♦ దలచినావొ।
యెట్టువలె నా పాప ♦ పటలంబు నెల్లని
ర్మూలంబు గావింప ♦ బూనినావొ।
యేలీల నీ పాద ♦ నాళీకములను నా
చిత్తమందుంప యో ♦ చించినావొ।
యేగతి కైవల్య ♦ భోగంబొసంగిన
న్నేపారగా జేయ ♦ నెంచినావొ॥

గీ॥ కన్నరుడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గపముక్కల ♦ శిద్దమార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 58

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ ఆకలిగొను వేళ • నాహారమిడుచును
నెల్లజీవులఁబోషించు • తల్లివీవు।
వేదవాక్యములకొల్ల • లిడిచెప్పి నిరతంబు
దయమీర నేలెడి • తండ్రివీవు।
మంచిమార్గమును జ • రించగా సుజ్ఞాన
కరదీప మొసగెడి • గురుడవీవు।
నిన్ను ధ్యానించెడి • నిశ్చలాత్ములకును
మోక్షమిచ్చెడి కృపా • మూర్తివీవు॥

గీ॥ కన్నెమడుగు పురివాస • కన్నసాల।
కులజులిలు వేలుపని పేరు • గొన్న దేవ।
శీలుడగు గనముక్కల • శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ • చిద్విలాస॥ 59

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ భక్తులపాలిట ♦ పారిజాతంబని
నమ్మితి నిన్నునా ♦ నెమ్మనమున।
దీనులనేలెడి ♦ దేవరత్నంబని
కామించితిని నిన్ను ♦ నామనమున।
ఆర్తులపాలి కృ ♦ పాబ్ధివంచని నిన్ను
దలచితి మదిని ని ♦ ర్మలముగాను।
శరణాగతుల బ్రోచు ♦ సురధేనువనుచును
నీపదంబుల మది ♦ నిలిపినాను॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కిర్నసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయాగ్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 60

శ్రీ సోమేశ్వర శతకము

సీ॥ చేరదీసియు నన్ను ♦ జేపట్టకుండిన
శంకరుడనుమాట ♦ బొంకుగాదె
ఆరసినా మొర ♦ నాలింపకుండిన
కరుణాకరుండంట ♦ కల్లగాదె।
దయతోడ నాపాప ♦ తతిగూల్పకుండిన
దైవంబ వనుటబ ♦ ద్ధంబుగాదె
సరగమోక్షంబు ప్ర ♦ సాదింపకుండిన
జగతిపాలకుడంట ♦ జలిగాదె॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 61

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ బ్రతికి వచ్చెదింక ♦ బ్రతుకుదునో లేదొ
నోరాగి చెప్పుడే ♦ నుతిసెయుచున్న।
యిపుడున్న బుద్ధినా ♦ కికమీదనుండునో
నుండదో యెప్పుడే ♦ దండమిడుదు।
కరములందా శక్తి ♦ తరుగునో పెరుగునో
పూజింతునెప్పుడే ♦ పొలుపుమీర।
జిహ్వాపటిమ మింక ♦ చెడునొ నుండునో ఓంన
మశ్శివాయ యటంచు ♦ నుచ్చరింతు॥

గీ॥ కన్నె చుడుగు పురివాస ♦ కర్ణసాలె।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కుల ♦ శిద్దయార్య।
చిత్తముమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 62

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ లంచంబులను దీయు ♦ లంజపుత్రులకొల్వు
కన్నను నీకొల్వు ♦ మిన్నగాదె।
కూటసాక్ష్యమ్ముల ♦ గూయుకూళలకొల్వు
కన్నను నీకొల్వు ♦ మిన్నగాదె।
ముండల బాధించు ♦ రండాసుతులకొల్వు
కన్నను నీకొల్వు ♦ మిన్నగాదె।
సాధుల వేదించు ♦ జారసూనులకొల్వు
కన్నను నీకొల్వు ♦ మిన్నగా

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కన్నసాలె।
కులజులిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 63

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ ధనమందంబున దూగు ♦ తామసేంద్రులకొల్వు
కన్నను నీకొల్వు ♦ మిన్నగాదె।
పరులసిరులకసూయ ♦ పడెడినీచులకొల్వు
కన్నను నీకొల్వు ♦ మిన్నగాదె।
నమ్మించి చెరచెడి ♦ నాలిముచ్చులకొల్వు
కన్నను నీకొల్వు ♦ మిన్నగాదె।
పాపకార్యముల దో ♦ డ్పడెడి దుష్టులకొల్వు
కన్నను నీకొల్వు ♦ మిన్నగాదె॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్ణసాల।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధయోగ్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 64

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ శంభోమహాదేవ ♦ శంకర సర్వేశ
కరుణాకరా శీల ♦ కంఠగిరీశ।
ఆగమారామ వి ♦ హారవైభవలోల
జాలమేలర కరు ♦ ణాలవాల।
పరమేశ్వరా హర ♦ పార్వతీ ప్రియవర
ఆశ్రితోద్ధార సు ♦ మాస్త్రహర।
ప్రముదాదిప భక్త ♦ పాలన శశిధర
దివిజచూడామణి ♦ దివ్యకేశ॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 65

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ ఆశను విడలేక ♦ నల్లాడుచున్నది
మానసంబది నేమొ ♦ మదనహరణ,
సుతులని సతులని ♦ చుట్టాలుహితులని
ధనధాన్యవస్తు వా ♦ హనములనుచు।
కనులజూచినవెల్ల ♦ కావలెననుచును
తృప్తియించుక లేక ♦ తొందరిడుచు।
వేదింపుచుండెనే ♦ నేదిక్కుగాననో
సోమేశనాథ నీ ♦ పదములెగతి॥

గీ॥ కన్నచుట్టు పురీవాస ♦ కర్నసాలె।
కులజులిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధసూర్య।
చిత్తమునువాస సోమేశ ♦ చిద్విలాస॥

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ ప్రణవస్వరూపనీ ♦ పాదపంకజములు
దివిజులౌదలదాల్చు ♦ దివ్యమణులు।
పన్నగాభరణనీ ♦ పాదపద్మమ్ములు
ఆశ్రితకోటికి ♦ నమృతనిధులు।
శశిధరనీదివ్య ♦ చరణరాజీవముల్
దాసులమదిలోని ♦ దివ్యగిరులు।
పశుపతి నీదివ్య ♦ పాదారవిందముల్
మౌనులుబూజించు ♦ మానికములు॥

గీ॥ కన్నెమనుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 67

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ దండుగ సొమ్ము ♦ సంతర్పణల్ జేసిన
ఫలమేమి ప్రజలమె ♦ ప్పులకెగాక|
సన్యాసులనుదోచి ♦ సత్రముల్ గట్టింప
ఫలమేమి ప్రజలమె ♦ ప్పులకెగాక|
పేదలబీడించి ♦ పెరుమాళ్ళగుడిగట్ట
ఫలమేమి ప్రజలమె ♦ ప్పులకెగాక|
తెరువులందునదోచి ♦ పరిణయంబులొనర్ప
ఫలమేమి ప్రజలమె ♦ ప్పులకెగాక॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్ణసాలె|
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ|
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య|
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 68

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ కష్టార్జితంబొక్క ♦ పట్టెడన్నము వేఁడు
సంతర్పణాలు వేయు ♦ జరిపినట్లె।
ధర్మార్జితంబుచే ♦ తగుపాటి గుడిసెను
గట్ట వేచతర్ముల్ ♦ గట్టినట్లె।
సత్యవర్తనచేర ♦ సంపాదితార్థము
కాసివ్వ యాగంబు ♦ జేసినట్లె।
కరుణతో ప్రజకుప ♦ కారంబు జేసిన
పరిణయంబులు వేయు ♦ జరిపినట్లె॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 61

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ ఆలంబునందు నా ♦ భీలమై గ్రాలెడు
శూలమెవ్వని కర ♦ వాలమురయ|
కొప్పుగా వాలముల్ ♦ ద్రిప్పుచునుండెడి
భుజగంబులెవ్వాని ♦ పూలసరులు|
ముల్లోకములనైన ♦ ముప్పతిప్పలబెట్టు
జ్వాలలెవ్వనికంట ♦ జ్వలితమగును|
అట్టినీపాదంబు ♦ లాశ్రయించెదను నా
కరమును విడకో ♦ పరమపురుష॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాల|
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ|
శీలుడగు గనముక్కల ♦ శిద్ధయాగ్ర్య|
చిత్తమున వాస సోమేశ ♦ చిద్విలాస॥ 70

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ కోటిరూప్యములిచ్చి ♦ కొనదలంచినగాని
యబ్బునే నీకరు ♦ ణామృతంబు।
వెలయు రత్నఘననిధుల్ ♦ వెచ్చించినంతనె
కలుగునే నీకటా ♦ క్షంబు వెన్న।
పసిఁడిచేలములు డం ♦ బంబుగా నొసగిన
ప్రాప్తించునే నీకృ ♦ పారసంబు।
పశువుల నొకలక్ష ♦ ప్రఖ్యాతి నొసగిన
పొందునే నీప్రేమ ♦ పుష్పలతను॥

గీ॥ కన్నెమనుగు పురివాస ♦ కర్నసాలె।
కులజులిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ!
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 7

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ కాంతనమ్మియు కాట ♦ కాపరియగు హరి
శ్చంద్రునకీవె రా ♦ జేంద్రపదవి।
పూనికతోడనీ ♦ ధ్యానమొనర్చిన
పార్థునకీయవే ♦ పాశుపతము।
యుచ్ఛిష్టమాంసంబు ♦ నొసఁగుచుండినబోయ
వానికియ్యవె సుకై ♦ వల్యపదవి
నేనొనర్చినఘోర ♦ నేరంబదేమొనా
చెయివిడజూడనో ♦ చిత్తజహర॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాల।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల. ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 72

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ ధనముగల్గినవాఁడు ♦ తనగ్రిమమంమన
పొగడికగనుచుండు ♦ పొలుపుమీర।
రాజ్యంబుగలవాఁడు ♦ రాజిల్లుచుండును
తనయేలుబడిలోన ♦ దరచుగాను।
విద్వాంసుడగువాఁడు ♦ విజ్ఞానులెచ్చోట
నుందురోనచట మె ♦ ప్పొందుచుండు।
నీదయగలవాఁడు ♦ నిఖిలలోకములందు
పూజింపబడుగాదె ♦ భుజగభూష॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 73

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ నగరులందున నీవె ♦ నగములందున నీవె
యారామసీమల ♦ యందు నీవె।
నదులయందున నీవె ♦ నదములందున నీవె
యారయ జీవుల ♦ యందు నీవె।
కనకమందున నీవె ♦ విషమునందున నీవె
యాదిత్యశశిధరు ♦ లందు నీవె।
కాంతియందున నీవె ♦ కాంతారముల నీవె
నిఖిల జగంబుల ♦ నీవు గావె॥

గీ॥ కన్నమనుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధయాగ్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 74

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ సురనరులందున ♦ నరులందునను నొక్క
కరణిగా నీకృప ♦ బరగుగాదె।
ఘోరాఘోరములను ధాం ♦ తారమునందున నొక్క
వరుసన నీదయా ♦ వరలుగాదె।
సామజేంద్రమునందు ♦ చీమనందును నొక్క
మాదిరి నీప్రేమ ♦ మరలుగాదె।
పరమాణువందైన ♦ ప్రబలవస్తువునైన
సమముగా నీకృప ♦ సాగుగాదె॥

గీ॥ కన్నమనుగు పురీశాన ♦ కర్ణసాల।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గణముక్కల ♦ శిద్దయార్య।
చిత్తమునవాస సోమేశ ♦ చిద్విలాస॥ 75

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ కాలయాపన జేయు ♦ కారణం బేమిరా
బో్రివనీ భావంబు ♦ బూన దేమొ।
జాగేల సేయుగా ♦ భోగభూషణ నన్ను
కృపజూడనీ ♦ కనుల్ గోరవేమొ।
దారుణంబగు నిరా ♦ దరణ జేయగనేల
నామొర నీ చెవుల్ ♦ నమ్మ వేమొ।
పంతంబి దేమి నీ ♦ పాదపంకజములు
తెంపుగానిట జను ♦ దేరవేమొ॥

గీ॥ కన్నె చుడుగు పురీవాస ♦ కర్న సాలె।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కాల ♦ శిద్దయార్య।
చిత్తనుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 76

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ ప్రమథుల దయతోడ ♦ బాలింపుచుండినా
మాటలు నీచెవి ♦ నాటవేమొ।
యార్యతోడ ప్రియోక్తు ♦ లాడుచుండియు నన్ను
దయజూచుమాటయే ♦ తలపవేమొ।
ముద్దుసూనులు బల్కు ♦ నుద్దులనాలించి
ఏడిరాసికు గా ♦ ల్లాడవేమొ।
దిక్పాలనోద్యోగ ♦ దిగ్భృత్యుచే జని
నన్నెలమరచియు ♦ న్నాడవేకొ॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కాలజు లిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 7

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ అరిదళంబులనెల్ల ♦ నురుమాడనాజని
ననుబ్రోవనరదియు ♦ న్నాసవేమొ।
పరగ నవీనప్ర ♦ పంచంబు సృష్టింప
దలచుచు ననుగావ ♦ దలపవేమొ।
భక్తవర్యులనెల్ల ♦ బాలింపగానేగి
నాచూటమురచియు ♦ న్నాడవేమొ।
దీనులరక్షింప ♦ బూనికతోనేగి
నన్నాకృపజూడకు ♦ న్నాడవేమొ॥

గీ॥ రన్నుమదుగు పురీవాస ♦ కర్ణసాల।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥. 78

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ కలువలరాయుని ♦ కాంతిచే నెవ్వాని
ఫాలభాగస్థభూతి ♦ ప్రజ్వరిల్లు।
రుద్రాక్షమాలికా ♦ రుచులచే నెవ్వాని
వక్షముం దెరగ్రనై ♦ వరలుచుండు,
యింద్రనీలపు కాంతు ♦ లీనుచు నెవ్వాని
గళముందు గరళంబు ♦ గానుపించు।
అట్టినీ పాదంబు ♦ లాశ్రయించెద నన్ను
కరుణతో నేలుమో ♦ పరమపురుష॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్మనాశ।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య,
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 79

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ పరగ నెవ్వనికి క ♦ పాలంబు భోజన
పాత్రంబులీల నొ ♦ ప్పారుచుండు|
మదకరిచర్మమే ♦ మన్నికాను ధరించు
దుప్పటిరీతిగా ♦ నొప్పుచుండు|
పునుక సరంబు లే ♦ పురుషోత్తమునికంఠ
మందున విరిదండ ♦ లైననట్లు|
అట్టి నీపాదంబు ♦ లాశ్రయించెదనన్ను
కరుణతో నేలుమో ♦ పరమపురుష॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్ణసాల|
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ|
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య|
చిత్తమువాస సోమేశ ♦ చిద్విలాస॥ ౮౦

81

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ దరిగానని చింతాగ్ని ♦ తాపంబు జల్లార్ప
నదముగాదె నీ ♦ నామభజన।
కష్టాంధకారంబు ♦ కడద్రోయ గను సూర్య
దామమాగాదె నీ ♦ నామభజన।
భక్తులకోర్కె నా ♦ ఘట్యమొనర్ప జిం
తామణిగాదె నీ ♦ నామభజన।
అరయ మునిమనో ♦ కరంబుల్ దిరుగు నా
రామమాగాదె నీ ♦ నామభజన॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్ణసాల।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 81

శ్రీ సోమేశ్వర శతకము.

సీ|| నీనామమంత్రంబు ♦ నీచతాపత్రయ
భంజనంబు మునీంద్ర ♦ రంజనంబు|
నీనామ మంత్రంబు ♦ నిజభక్తులకు కర్ణ
భూషణంబు సురేంద్ర ♦ తోషణంబు|
నీనామమంత్రంబు ♦ నిగమభూషణ కళా
పూరణంబు మహాఘ ♦ మారణంబు|
నీనామమంత్రంబు ♦ నిఖిలపిశాచాళి
బాధకంబగు సాధు ♦ సాధకంబు||

గీ|| కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాల|
కులజులిలువేలుపని పేరు ♦ గొన్న దేవ|
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య|
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస|| 82

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ శరణాగత త్రాణ • బిరుదాంక సర్వేశ
పార్వతీ హృదయేశ • పరమపురుష।
దీనజనోద్ధార • మౌనిలోకాధార
బుధజనమందార • భుజగహార।
భక్తవత్సల కృపా • భరణ గయూరంధ్ర
త్రిభువనోద్ధారక • దివ్యభావ।
సుజనజనావన • సురలోకపావన
శాత్రవహారణప • విత్రచరణ॥

గీ॥ కన్నెమడుగు పురీవాస • కర్ణసాలె।
కులజు లిలు వేలుపని పేరు • గొన్న దేవ।
శీలుడగు గనముక్కల • శిద్ధయార్య।
చిత్తనుమవాస సోమేశ • చిద్విలాస॥ 83

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ తలపోసినవరత్న ♦ ములలోన జూడ చిం
తామణి శ్రేష్ఠమై ♦ దనరుగాదె।
చర్చించి సకలభూ ♦ జములందు జూడక
ల్పక భూజమొక్కటై ♦ పరగుగాదె।
విస్తరంబుగాజెంతు ♦ వితతియందున జూడ
కామధేనువు శ్రేష్ఠ ♦ కంబుగాదె।
పరగమంత్రములెల్ల ♦ సరయగా నీనామ
మంత్రంబు శ్రేష్ఠత ♦ మంబుగాదె॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణనాలె।
కులజులిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధమూర్త్య।
చిత్తమునవాస సోమేశ ♦ చిద్విలాస॥ 84

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ యెక్కనైన నామొర • లించు కేనియువిని
బ్రోవరాదయాతోడ • భావజహర।
యెప్పుడైన నాక్రోశము • లించుకేనియుగని
కరుణతో నేల రా • దురితహరణ।
యెక్కనైన నామది • కించుక సంతోష
మొనరింపగా రాద • యురగభూష।
యెక్కనైన నాజన్మ • మిరవొందగా పావ
నము జేయబూనరా • నగనివేశ॥

గీ॥ కన్నమడుగు పురీవాస • కర్ణసాలె
కులజు లిలువేలుపని పేరు • గొన్న దేవ।
శీలుడగు గనముక్కల • శిద్ధయార్య
చిత్తసుమవాస సోమేశ • చిద్విలాస॥

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ ఒప్పుగా నీదయ ♦ తప్పకుండెడివేళ
కొంచక జలధిలం ♦ ఘూచవచ్చు।
చాయక నీదయ ♦ ఒరగుచుండెడివేళ
ఎడరక పర్వతా ♦ మెత్తవచ్చు।
నిండార నీకృప ♦ నెగడుచుండెడివేళ
ఘోరానలంబున ♦ దూరవచ్చు।
పొలుపార నీకృప ♦ పొదలుచుండెడివేళ
మిసిమివోలె విసంబు ♦ మ్రింగవచ్చు॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్నసాల।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయాగ్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 86

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ ధనమదంబున దూర ♦ గను జేసియంతలో
లేమినోసంగెడి ♦ సామివీవు।
సార్వభౌమ పదంబు ♦ సమకూరగా జేసి
యంతలో దిరిపెమె ♦ త్రిప్పుతువీవు।
సకలభోగంబులో ♦ సంగియు వెంటనే
చిందాబ్ధిలోపల ♦ ముంతువీవు।
భాస్వరగా కీర్తి ♦ నొసంగియు వెంటనే
యపయశంబున బాపె ♦ ద్రోతువీవు॥

గీ॥ కన్నమనగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజులిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 87

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ కరిచర్మచేల నీ ♦ కరుణ లేకున్ననా
దురితజాలంబెల్ల ♦ దొలగుటెట్లు।
దర్పకారాతి నీ ♦ దయ లేక యున్ననా
కష్టంబులెల్లను ♦ గడచుటెట్లు।
త్రిపురసంహర నీ ♦ కృప లేక యున్ననా
భవబంధములనెల్ల ♦ బాయుటెట్లు।
సోమశేఖర నీదు ♦ ప్రేమ లేకున్ననా
జన్మసాఫల్యంబు ♦ జరుగుటెట్లు॥

గీ॥ కన్నచుడుగు పురీవాస ♦ కర్ణనాల।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 88

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ పరగవిరాగిగా ♦ పలుకజ్ఞానుఁడుగాఁడు
తాపత్రయంబుల ♦ దగిలియున్న।
జడలుదాల్చిన తాప ♦ సశ్రేష్ఠుఁడాగాఁడు
మదిలోన నీభక్తి ♦ గుదురకున్న।
నీకీర్తనలు బాడ ♦ నెఱిభక్తుఁడాగాఁడు
మనసుననీచింత ♦ మరచియున్న।
మాటాడకున్నంత ♦ మౌనివర్యుఁడుగాఁడు
జ్ఞానచక్షువుననిన్ ♦ గానకున్న॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ నాతప్పులెల్ల మ ♦ న్నన జేసి బ్రోవగా
నితరులునాకిక ♦ నెవ్వరయ్య।
పూనినా పాపముల్ ♦ బోజేయసినువినా
నాకుదిక్కెవ్వరు ♦ న్నారు దేవ।
నాకష్టములనెల్ల ♦ నాశంబొనర్పగా
పరులెవ్వరున్నారు ♦ ఫణివిభూష,
ముక్తినొసంగినన్ ♦ ముదమొంద జేయగా
వేఱెకి నెవ్వరు ♦ న్నారు దేవ॥

గీ॥ కన్నమదుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజులిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ కరుణ లేదేలరా ♦ కాలకంధర నీకు
మన్నించి వేగమే ♦ నన్ను బ్రోవ।
దయ లేదదేలరా ♦ దాక్షాయణీవర
జాలిచేనా మొర ♦ నాలకింప।
ప్రేమ లేదేలరా ♦ కామసంహార నా
తాపత్రయంబుల ♦ బాపుటకును।
కృప లేదదేలరా ♦ కోరినవాడ నీ
రూపంబునొకపరి ♦ జూపుటకును॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 91

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ పార్వతియైనను ♦ పాలింపు మనుచును
దెలుపదా నీకొక ♦ తేపయైన|
గణపతియైనను ♦ గాపాడుమనుచును
బలుకదా నీతోడ ♦ పట్టువలగ|
శరజన్ముడైనను ♦ గరుణింపుమనుచును
జెప్పడా నీతోడ ♦ నొప్పుగాను|
పూనిఃతోబుద్ధి ♦ పుట్టదా నీకైన
జాలిచే నన్నిక ♦ నేలుటకును॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాలె|
కులజు లిలు వేలుపని పేరు ♦ గొన్న దేవ|
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య|
చిత్తమునవాన సోమేశ ♦ చిద్విలాస॥ 92

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ పన్నగాభరణ నీ ♦ పాదపద్మమ్ములే
నాకిక గతియని ♦ నమ్మినాఁడ
కరుణాకరా నీవె ♦ గావకుండిన వేరె
దిక్కెవ్వరున్నారు ♦ త్రిభువనముల
పరుల వేఁడు మాటంచు ♦ పలుకఁజూచెద వేమొ
నొల్లను నిన్నుఁగా ♦ కొరుల వేఁడ
జగములెల్లను నేల ♦ జాలఁగల్గిన నీవు
ననుఁ బ్రోవ లేవన ♦ నమ్మఁదగునె॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్ణసాల
కులజ లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ
శీలుఁడగు గనముక్కల ♦ శిద్ధయార్య
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 93

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ తగునేమి రానీకు ♦ తాపసమందార
కఠినంబు బూని నా ♦ కరగము వీడ|
సరియగునా నీకు ♦ సాధుజనావన
దాసుండనగు నన్ను ♦ గాసిబెట్ట|
మేరయా నీకిది ♦ మేనకాత్మజవర
గతిలేని నన్ను ని ♦ ర్దయను జూడ|
మఱిచూడదయా నీకు ♦ మనసిజహరణ నా
మానవి నిసుంతేని ♦ వినకయుండ॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్ణసాల|
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ|
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య|
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 94

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ అడుగను సార్వభౌ ♦ మాదిపత్యంబును
జెలువారనీపద ♦ శేవజాలు।
కోరను ద్రవ్యమే ♦ పాఁగానిమ్మని
యింపుగా నిన్ను పూ ♦ జింపజాలు।
వేడను రత్నాల ♦ మేడలిమ్మనుచును
మరువక నినుగొల్చు ♦ మనసుజాలు।
యాచింప ఘనభూష ♦ ణావళి నిమ్మని
యెరవొందగా మోక్ష ♦ మియ్యజాలు॥

గీ॥ కన్నమనుగు పురివాస ♦ కర్నసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ ౯౦

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ సానసంబైన నీ ♦ పద శేవదొరకిన
 ధన్యునకేల సౌ ♦ ఖ్యంబులరయ
విమలమౌ నీనామ ♦ వినుతిలభించిన
 మాన్యునకింక సా ♦ మ్రాజ్యమేల।
తలపోయ నీకృపా ♦ ధారంబుగలిగిన
 పూజ్యునకింక నే ♦ భోగమేల।
కన్నుల నీమూర్తి ♦ గన్నపవిత్రుని
 కేటికినింక దే ♦ వేంద్రపదవి॥

గీ॥ కన్నెమడుగు పురీవాస ♦ కర్ణసాలె।
కులజులిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిష్టవర్య।
చిత్తమున వాఘ సోమేశ ♦ చిద్విలాస॥ 96

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ శంకరా గిరిజాప ♦ శంకరాశత్రునా
శంకరా దయజూడు ♦ సంకటహర।
పావనాకీసజ ♦ నావనధక్తసు
జీవనా వేగనణ ♦ బ్రోవరాగ।
భూషణా భోగేంద్ర ♦ భూషణా యోగీంద్ర
పోషణా కృపజూడు ♦ పావనమ్ము।
యీశ్వరా సకలలో ♦ కేశ్వరా నిగమాన
రీశ్వరా కరుణతో ♦ నేలరార॥

గీ॥ కన్నమదుగు పురవాస ♦ కర్నసాల।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్న దేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ పంచాత్మకోత్పత్తి ♦ పంచాధిదైవంబ
పంచపూజల తృప్తి ♦ బడయుదేవ।
పంచపంచాత్మక ♦ పరమాత్మరూపివై
సకలజంతువులకు ♦ సాక్షివగుచు।
జీవరూపంబున ♦ చెలగినటించుచు
జీవసాక్షివగుచు ♦ జీవకోటి।
పుట్టించిపెంచుచు ♦ పొడవడగించుచు
మూడుమూర్తుల ♦ రూపములమైన॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్నసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్దయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 98

శ్రీసోమేశ్వర శతకము.

సీ॥ ప్రణవస్వరూపనిఁ ♦ భావించి మదిలోన
హృదయాకమలమందు ♦ పదిలపరచి।
నీరూపుచూపున ♦ నెఱిచిత్తమునహత్తి
పంచపూజలతృప్తి ♦ బరచుటకును।
భక్తిచందనమును ♦ రక్తియక్షతలును
శాంతిసుమంబుల ♦ దాంతిపూజ।
గావింతుసర్వేశ ♦ శేవింతునర్పింతు
స్వస్తితే శుభమస్తు ♦ సుస్తిరోస్తు॥

గీ॥ కన్నెమడుగు పురివాస ♦ కర్నసాలె।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్నదేవ।
శీలుడగు గనముక్కల ♦ శిద్ధయార్య।
చిత్తసుమవాస సోమేశ ♦ చిద్విలాస॥ 99

శ్రీ సోమేశ్వర శతకము.

సీ॥ మంగళాంబురగేంద్ర ♦ ఖండనభవదీయ
పావనచరణరా ♦ జీవములకు।
సర్వమంగళము నీ ♦ నిర్మలకరుణైక
వీక్షితనేత్రార ♦ విందములకు।
శుభమంగళము సర్వ ♦ శుభములొసంగెడి
నీనామమంత్రరా ♦ ధానమునకు।
జయమంగళంబెల్ల ♦ జగములు నిత్యంబు
భ్రాజించు నీదివ్య ♦ తేజమునకు॥

గీ॥ కన్నమడుగు పురీవాస ♦ కర్నసాల।
కులజు లిలువేలుపని పేరు ♦ గొన్నదేవ
శీలుడగు గనముక్కాల ♦ శిద్ధయార్య।
చిత్తమువాస సోమేశ ♦ చిద్విలాస॥

శ్రీసోమేశ్వరశతకము సంపూర్ణము.